1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
సోమవారం | జూన్ 24, 2024 | www.navatelangana.com

పేద విద్యార్థులకు నోట్‌బుక్స్ వితరణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన పేద విద్యార్థులకు ఆసరా స్వచ్ఛంధ సేవాసంస్థ చైర్మెన్ మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్‌ను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభ కలిగిన విద్యార్థులు ఆర్థిక ప్రోత్సాహకం లేక వెనకబడిపోతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు గడగోజు ఎల్లాచారి, లింగస్వామి, రాజు,నర్సింహ్మా వారి తల్లిండ్రులు పాల్గొన్నారు.

బండారి యాదయ్య మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్



కట్టంగూరు మండలం పామనగుండ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త బండారు యాదయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూల మాలలేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి దహన సంస్కరణ నిమిత్తం రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు బండారు ఆనంద్, కనుకుల వెంకటరెడ్డి, బండారు కృష్ణ, భీమనబోయిన వీరయ్య, బండారు ఎల్లయ్య బండారు యాదయ్య, బండారు చంద్రు, నర్సింహ, బండారుకుమార్, బండారు ఇస్తారు ఉన్నారు.

ఆదర్శమూర్తి దశరథ

- ఘనంగా కోదాటి దశరథ విగ్రహావిష్కరణ
- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ





ఆదర్శమూర్తి దశరథ అని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కొనియాడారు. ఆదివారం మండలంలోని గోగువారిగూడెం గ్రామంలో కోదాటి దశరథ మూడో వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరిగేషన్ డిపార్ట్మెంట్‌లో ఉద్యోగిగా పని చేసి రిటైర్మెంట్ తర్వాత ఆల్ పెన్షనర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా నాయకుడిగా సేవలు అందించిన దశరథ తన తుదిశ్వాస వరకు నమ్మిన ఎర్రజెండా కొరకు పని చేశారన్నారు. సొంత ఊరు గోగువారిగూడెంలో ఉద్యోగిగా పనిచేసిన ఖమ్మంలో ప్రజలకు సేవలందిచారని కొనియాడారు. మూడో వర్ధంతి సందర్భంగా దశరథ కుటుంబ సభ్యులు తమ సొంత స్థలంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా ఎనభై నాలుగు గజాల స్థలాన్ని గ్రామానికి అంకితం చేయడం అభినందించదగిన విషయమని పేర్కొన్నారు. ఆల్ పెన్షనర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చా రంగయ్య మాట్లాడుతూ సర్వీస్‌లో ఉన్నప్పుడు ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్‌లో, రిటైర్మెంట్ తర్వాత ఆల్ పెన్షనర్స్ యూనియన్‌లో పెన్షనర్స్ సమస్యలపై అలుపెరగని పోరాటం చేసారన్నారు. ఈ కార్యక్రమానికి దశరథ పెద్ద కుమారుడు కోదాటి గిరి అధ్యక్షత వహించగా, ఆల్ పెన్షనర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా నాయకులు కళ్యాణం నాగేశ్వరరావు, వాసిరెడ్డి వీరభద్రం, గోపీచంద్, వాసిరెడ్డి మల్లికార్జున రావు, జనార్దనా స్వామి టీడీపీ రాష్ట్ర నాయకులు పారుపల్లి సురేష్, గోగువారిగూడెం గ్రామ నాయకులు ఐనంపూడి సాంభయ్య, సంక్రాంతి వెంకటేశ్వరరావు, బండ్ల మట్టయ్య, మైలపల్లి వెంకటేశ్వరరావు, ద్రోణాచారి, సంక్రాంతి లక్ష్మణరావు, కుటుంబ సభ్యులు కోదాటి కనకదుర్గ, శ్రీనివాస్ రావు, కొల్లు పద్మ, మాధవరావు, గ్రామ అఖిల పక్ష పార్టీ ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పీఎం కిసాన్ సమ్మాన్ డబ్బులు రైతులందరికీ ఇవ్వాలి

నవతెలంగాణ-చండూరు



కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే పీఎం కిసాన్ సమ్మాన్ డబ్బులు రైతులందరికీ వచ్చేలా కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ ఉద్యమ కారులు కళ్లెం సురేందర్‌రెడ్డి కోరారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు పీఎం కిసాన్ సమ్మాన్ నిది డబ్బులు కేవలం 2018 సంవత్సరం పట్టాదారు పాస్‌బుక్స్ ఉన్న వారికి మాత్రమే డబ్బులు వస్తున్నా యన్నారు. కానీ 2018 సంవత్సరం తర్వాత భూమి పట్టాదారు పాసుబుక్ పొందిన వారికి రావడం లేదన్నారు. 5 సంవత్సరాలుగా కొత్త వారికి అవకాశం లేదన్నారు. వెంటనే కొత్తవారికి అవకాశం కల్పించి అర్హులైన రైతులందరికీ పిఎం కిసాన్ సమ్మాన్ డబ్బులు రైతులందరికీ అందజేయాలని కోరారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

నవతెలంగాణ-కేతేపల్లి



తనకు కొడుకులు లేనందున తండ్రికి కూతురు తలకొరివి పెట్టిన సంఘటన కేతేపల్లి మండలంలోని కొత్తపేట గ్రామంలో ఆదివారం చోటుచే సుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. కేతేపల్లి మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన ఊర రామనారాయణ (80) శనివారం గుండెపోటుతో మరణించాడు. అతనికి మగ సంతానం లేదు.అతనికి ఇద్దరూ కూతుర్లు పెద్దకూతురు కళమ్మ, చిన్న కూతురు సుజాత ఉన్నారు. దీంతో పెద్దకూతురు కళమ్మ తండ్రికి తలకొరివి పెట్టి దహనసంస్కారాలు నిర్వహించింది. పుత్రుడు పున్నామి నరకం నుండి తప్పిస్తాడని నమ్ముతున్న సమాజంలో కూతురు తలకొరివి పెట్టడంతో బంధుమిత్రులు శోకసంద్రంలో మునిగి పోయారు.

నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్



నీట్ పేపర్ లీకేజీలో బీజేపీ నాయకుల హస్తం ఉందని, ఈ కుంభకోణంపై సిట్టింగ్‌జడ్జితో విచారణ జరిపించాలని డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు పంది నరేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం వెలిమినేడు గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీట్ పరీక్ష పేపర్ లీకేజీ మూలంగా 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందన్నారు. తమ పిల్లలు డాక్టర్లు కావాలని ఎంతోమంది తల్లిదండ్రులు కలలు కన్నారని కానీ తల్లిదండ్రులకు మాత్రం చివరికి కన్నీళ్లే మిగిలాయన్నారు.లక్షల రూపాయలు ఖర్చు పెట్టుకుని కోచింగ్ తీసుకొని పరీక్షలు రాస్తే చివరికి పేపర్ లీకేజీ కుంభకోణాలు జరిగి విద్యార్థుల భవిష్యత్ అంధకరమైందని ఆందోళన వ్యక్తం చేశారు.నీట్ పరీక్ష పత్రాలు బీహార్, గుజరాత్,హర్యానా, రాష్ట్రాల్లో లీక్ అయ్యాయని ఆరోపణలు వస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ గ్రామ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు కూరాకుల బాలరాజ్, గోలి సాయికిరణ్, ఆరూరి పవన్ ,అంతటి ఆది ప్రకాష్,గుర్రం అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

నవతెలంగాణ-చండూరు



బీజేపీ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం జనసంగ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సోమ నర్సింహ,, కోమటి వీరేశం, జిల్లా అధికార ప్రతినిధి నకిరేకంటి లింగస్వామిగౌడ్, సముద్రాల వెంకటేశ్వర్లు , భూతరాజు శ్రీహరి, సోమశంకర్, దోటిశివ, బొబ్బిలి శివ, కర్నాటి శ్రీను, దుస్స గణేష్, పల్లె గోని చంద్రమౌళి, సామ వెంకట్‌రెడ్డి ,చనగాని వినోద్, సూర్యం, తోకల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ: భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు శ్యామప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ హౌసింగ్ బోర్డు కార్యాలయంలో ఆదివారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ వర్ధంతిని బలిదాన్ దివస్‌గా నిర్వహించడమే కాక ప్రతి పోలింగ్ బూత్‌లలో 10 మొక్కలను నాటలని జాతీయ పార్టీ పిలుపు మేరకు ప్రతి కార్యకర్త మిర్యాలగూడ నియోజకవర్గం కాలుష్య రహిత సమాజం కొరకు పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని, ప్లాస్టిక్‌ను దూరం చేసి స్వచ్ఛమైన ఆక్సీజన్ కోసం మొక్కలను నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుకార్యదర్శిలు తుమ్మలపల్లి హనుమంత రెడ్డి, చిలుకూరి శ్యామ్, జిల్లా ఉపాధ్యక్షులు రేపాల పురుషోత్తం, జానకిరామ్ రెడ్డి, కొండేటి శేఖర్, ఉప్పల లక్ష్మారెడ్డి, పోరెడ్డి శ్రీను, భాషిపాక శంకర్‌లు పాల్గొన్నారు.

బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



వేలం పాటను రద్దుచేసి రాష్ట్రంలో బొగ్గు బ్లాకును సింగరేణికే కేటాయించాలని అప్పగించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, వైఎస్ఎంపీపీ కల్లూరి యాదగిరి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నార్కట్‌పల్లి మండలకేంద్రంలోఆదివారం వారు విలేకర్లతో మాట్లాడారు. బొగ్గు బ్లాక్‌లను వేలంపాట వేయకుండా సింగరేణికే కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ సొంత రాష్ట్రం నుంచి మంత్రిగా ఉన్నటువంటి కిషన్‌రెడ్డి తెలంగాణకు అన్యాయం చేసినట్టేనన్నారు. వేలంపాట కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పాల్గొనడం ఆశ్చర్యంగా ఉందని చెప్పారు. ఒకవైపు బొగ్గు బ్లాక్లను వేలం వేస్తూ మరోవైపు సింగరేణి ప్రయివేటీకరించబోమంటూ కేంద్రం మంత్రి కిషన్‌రెడ్డి బుకాయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వేలం పాటను రద్దుచేసి రాష్ట్రంలో బొగ్గుగనులను సింగరేణికి అప్పగించాలని డిమాండ్ చేశారు. బొగ్గుబ్లాక్‌లను ప్రయివేటీకరణ చేయడం వలన కార్మికులకు ఉరితాడు వేసినట్టేన్నారు. బొగ్గు బ్లాక్ లు ప్రైవేటీకరణ చేయడం వలన సింగరేణి నష్టాల పాలై మూతపడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. వేలంపాటను రద్దుచేసి నేరుగా సింగరేణికి అప్పగించాలని కోరారు. ఈ వేలం పాటకు వ్యతిరేకంగా ఈనెల 28,29వ తేదీలలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామన్నారు. ఈ ధర్నాలలో కవులు, కళాకారులు, ప్రజాతంత్ర, వాదు లంతా పాల్గొని కార్మికుల హక్కుల కోసం పోరాటం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న,మండల కమిటీ సభ్యులు దండు రవి, శాఖ కార్యదర్శి నాగరాజు, దండు శంకర్, శ్రీను పాల్గొన్నారు.

సింగరేణి బ్లాకుల వేలం పాటను కేంద్రం ఉపసంహరించుకోవాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి

నవతెలంగాణ-నాంపల్లి



సింగరేణి బ్లాకుల వేలం పాటను తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు. ఆదివారం నాంపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లోనే ఈ వేలం పాట వెయ్యడం, అదీ కేంద్ర గనుల శాఖ మంత్రి తెలంగాణ నుండి ఎన్నికైన మంత్రి ప్రారంభించడం చాలా దురదృష్టకరమన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి బీజేపీకి 8 శాసనసభ, ఎనిమిది పార్లమెంటు స్థానాలు కల్పించినందుకు తెలంగాణ సంపదను ప్రయివేటుపరం చేయటం బాధాకరం అన్నారు. కేంద్ర మంత్రి ఒకవైపు ప్రారంభానికి తయారవుతున్న కిషన్ రెడ్డితో పాటు మన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వెళ్లడం ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి అత్యధిక మందికి ఉపాధి కల్పన కేంద్రంగా ఉందనీ సింగరేణి మీద ఆధారపడి లక్షలాది కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి అని ఆయన అన్నారు. అలాంటి సింగరేణి సంస్థ పరిరక్షణకై బలమైన ప్రజాఉద్యమం నిర్మిస్తామని ఆయన అన్నారు. ఈనెల 28, 29 తేదీల్లో జిల్లా కేంద్రంలో జరిగే సింగరేణి ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ నిరసన ధర్నాలు ప్రజలు భారీ ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, వాసిపాక ముత్తిలింగం, ముఖేష్, నాగభూషణ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

కోడిరెక్క అమృతం 21వ వర్ధంతిలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-మిర్యాలగూడ

కోడిరెక్క అమృతం 21వ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబసభ్యుల ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాసన సభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి పాల్గొని నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమృతం చేసిన సేవలు కొనియాడారు. 38వ వార్డ్‌లో నూతనముగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్‌ను ప్రారంభించారు. స్థానిక ఆర్‌సిఎం చర్చ్ పూజలో పాల్గొని ప్రార్దనలు చేశారు. వార్డ్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు కోడిరెక్క శౌరి ముండ్లగిరి. కాంతయ్య, కోడిరెక్క రవి, కుటుంబ సభ్యులు రాజేందర్ రాజారత్నం నూతన్ సన్నీ కోడి రెక్కకిరణ్ , తాళ్ళపల్లి నాగయ్య, మర్రి జోజీ, మట్టయ్యా వార్డ్ ఇన్చార్జి ఇంద్రకుమార్ వార్డ్ యూత్, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

ఇద్దరు వ్యక్తుల అదృశ్యం

- పోలీసుల డాగ్ స్క్వాడ్‌తో గాలింపు
- ఘటనా స్థలాన్ని సందర్శించిన మిర్యాలగూడ డీఎస్పీ శివ సాయి రెడ్డి

నవతెలంగాణ-నాగార్జునసాగర్



ఇద్దరు వ్యక్తులు అదృశ్యమైన ఘటన నాగార్జునసాగర్‌లో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నందికొండ హిల్ కాలనీలోని మెయిన్ బజార్‌లో పర్వతనేని నాగేశ్వరరావు అలియాస్ పెద్దబాబు నూతనంగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఈ నిర్మాణ పనుల వద్ద హిల్ కాలానికి చెందిన రెహమాన్ అనే వ్యక్తి ఎలక్ట్రీషన్‌గా పనిచేస్తున్నాడు. రెండు రోజుల క్రితం ఆంధ్ర ప్రాంతం రాజమండ్రి నుండి గుర్తు తెలియని వ్యక్తి తాను శివనని ఇక్కడ నదిలో వలలు లాగడానికి వచ్చానని తాను ఆ పని చేయలేకపోతున్నానని ఏదైనా పని ఉంటే ఇవ్వమని పెద్దబాబును కోరారు. అతనిని పనిలో పెట్టుకోవడానికి పెద్దబాబు నిరాకరించగా తాను ఊరికి వెళ్లడానికి డబ్బులు లేవని ఏ పనైనా చేస్తానని చార్జీలకు డబ్బులు కావాలని బ్రతిమాలడంతో అతని పనిలో పెట్టుకోవడం జరిగిందని తెలిపారు. గత రెండు రోజులుగా పెద్దబాబు షాపింగ్ కాంప్లెక్స్‌లో శివ పెయింటింగ్ పనులు చేస్తున్నాడు. ఈ క్రమంలో శనివారం రాత్రి పది గంటల ప్రాంతంలో ఎలక్ట్రిషన్‌గా పనిచేస్తున్న రెహమాన్ షాపింగ్ కాంప్లెక్స్ యజమాని పెద్దబాబుకు ఫోన్ చేసి శివఅనే వ్యక్తి రాత్రి అయిన పెయింటింగ్ పనులు చేస్తున్నాడని సమాచారం అందించాడు. పెద్దబాబు పెయింటింగ్ పని చేస్తున్న శివను ఏమి అనొద్దని అతని పనిని చేసుకోనివ్వమని చెప్పి ఫోన్ పెట్టేశారు. ఆదివారం ఉదయం షాపింగ్ కాంప్లెక్స్‌లో రక్తపుమరకలు పడి ఉండడం శివ రెహమాన్ కన్పించకపోవడంతో షాపింగ్ కాంప్లెక్స్ యజమాని పెద్దబాబు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఇద్దరు వ్యక్తుల గురించి విచారించి ఇద్దరు వ్యక్తుల ఘర్షణ పడ్డారని విషయానికి వచ్చి వారి గురించి విచారణ చేపట్టారు. శివ వద్ద ఫోన్ లేకపోవడం రెహమాన్ వద్ద ఉన్న ఫోన్ స్విచ్ ఆఫ్ అవడం రెహమాన్ నివాసగృహం వద్ద లేకపోవడంతో వ్యక్తుల అదృశ్యంగా ప్రాథమికంగా నిర్ధారించుకొని నల్గొండ నుండి డాగ్ స్క్వాడ్‌ను రప్పించి మెయిన్ బజార్ చివర మరల ప్రాజెక్ట్ హౌస్ సమీపం వరకు తిరిగారు పెద్దబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి వ్యక్తుల అదృశ్యంపై విచారణ చేపట్టామని స్థానిక విజయపురి టౌన్ ఎస్సై సంపత్ గౌడ్ తెలిపారు.ఆదివారం సాయంత్రం మిర్యాలగూడ డి.ఎస్.పి శివ సాయి రెడ్డి నాగార్జునసాగర్ చేరుకొని ఘటన స్థలాన్ని పరిశీలించారు.

చినుకు జాడేది?

- నైరుతి రుతుపవనాలు వచ్చినా కురవని వర్షం
- ఆకాశంవైపు ఆశగా చూస్తున్న రైతులు
- బోర్లు వేసినా ఫలితం శూన్యం
- తగ్గుతున్న భూసారం

నవతెలంగాణ-పెద్దవూర



'సినుకమ్మా.. వాన సినుకమ్మా.. నేల చిన్నబోయె సూడమ్మ' అంటూ మళ్లీ వర్షాల కోసం ఎదురు చూసే రోజులు వచ్చాయి. వానకాలం ప్రారంభమైనా.. నైరుతి రుతుపవనాలు ముందుగానే వచ్చినా.. ఆకాశంలో మేఘాలు రోజూ దట్టంగా కమ్ముకుంటున్నా వాన జాడ మాత్రం కానరావడం లేదు. మృగశిర కార్తెకు ముందు మూడు రోజుల పాటు అక్కడక్కడా చిరుజల్లులతో కురిసినా ఆ తర్వాత మళ్లీ కురవలేదు. అసలైన తొలకరి పలకరింపు కోసం అన్నదాతలు ఆశగా ఆకాశం వైపు చూడాల్సిన పరిస్థితి వచ్చింది. దీంతో విత్తనాలు వేయాలా..? వద్దా..? అసలు వర్షాలు కురుస్తాయా..? కురవవా ? అనే ఆందోళన రైతుల్లో నెలకొన్నది.

మృగశిర కార్తె తర్వాత వ్యవసాయ పనులను మొదలు పెట్టుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్తె నుంచి తొలకరి వర్షాలు సమృద్ధిగా కురిసేవి. కానీ ఈ కార్తెకు ముందు జిల్లా వ్యాప్తంగా చిరు జల్లులు పడగా, ఆ తర్వాత ముఖం చాటేశాయి. వారం రోజులుగా రోజూ మేఘాలు కమ్ముకొస్తున్నాయి. ఉరుములు, మెరుపులు రైతుల్లో ఆశలు రేకెత్తిస్తున్నాయి. అయితే, అంతలోనే గాలులు వీస్తుండడంతో మేఘాలు తేలిపోతున్నాయి. రోజూ ఇదే పరిస్థితి ఉంటోంది. వర్షాలు కురుస్తాయని ఆకాశం వైపు ఎదురు చూడడం, అంతలోనే మేఘాలు మాయమవుతుండడంతో రైతులు నిరాశ చెందుతున్నారు. నైరుతి రుతు పవనాల రాకతో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతుండడంతో ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. ఒకటి రెండు భారీ వర్షాలు కురవగానే విత్తనాలు వేయాలని చూస్తున్నారు. కాగా, అక్కడక్కడ కురిసిన చిరు జల్లులతో దుకులు సిద్ధం చేసుకుంటుండగా, మరికొన్ని చోట్ల విత్తనాలు వేశారు. చాలా ప్రాంతాల్లో ఇప్పటికీ దుక్కులు కూడా దున్నలేదు.

విత్తనం వేయాలా..? వద్దా..?

కొన్ని ప్రాంతాల్లో దుక్కులు దున్నిన రైతులు విత్తనం వేయాలంటే వెనకాముందవుతున్నారు. విత్తనం వేసిన తర్వాత వర్షాలు కురవకపోతే మొలకలు రాక మట్టిలోనే విత్తనం మురిగిపోతుందని ఆందోళన చెందుతున్నారు. వర్షాలు లేకపోవడంతో ఎండల తీవ్రత ఎకువగానే ఉంది. దీంతో చాలా మంది రైతులు విత్తనం వేయడానికి వెనుకడుగు వేస్తున్నారు. ముఖ్యంగా పత్తి, మినుము, పెసర, కంది వంటి ఆరుతడి పంటలు సాగు చేసే రైతులు ఆచితూచి అడుగులేస్తున్నారు. విత్తనం వేసిన తర్వాత సకాలంలో వర్షాలు కురవకపోతే వేసిన విత్తనం నష్టపోవాల్సి వస్తుందని భావిస్తున్నారు.

నీళ్లు లేక నాగార్జున సాగర్ వెలవెల.. నారుమడులకు అందని నీరు

వర్షాలు లేకపోవడంతో నాగార్జున సాగర్ ప్రాజెక్టు వెలవెలబోతోంది. ఈ వానకాలం పంటకు వర్షాలు పడితే తప్పా సాగునీరు ఇచ్చే అవకాశం ఏ మాత్రం కనిపించడం లేదు. దీనికి తోడు చెరువులు, కుంటలు, బోర్లు వట్టి పోయాయి. నారుమడులకూ నీటి కరువు వచ్చింది. నాగార్జున సాగర్ ప్రాజెక్టు కింద నల్గొండ జిల్లాలో 2.5 లక్షల ఎకరాలు, సాగర్ నియోజకవర్గం లో 35 వేల ఎకరాలకు పైగా అయకట్టు సాగు భూమివుంది. జిల్లాలోఉన్న చెరువుల్లో అత్యధిక శాతం చెరువులు నాగార్జున సాగర్, ఏ ఎంఆర్పీ కాల్వల ద్వారా గొలుసుకట్టుగా నింపే అవకాశాలు ఉన్నా నాగార్జున సాగర్లో నీరే లేదు. దీంతో నారు మడులు కూడా వర్షాలపైనే ఆధారపడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

బోర్ల వైపు రైతన్నల చూపు

ఇన్నాళ్లు ప్రాజెక్టుల కాల్వలపై ఆధారపడి సాగు చేసుకున్న రైతులు ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రాజెక్టుల నుంచి సాగునీరందడం కష్టమేననే ఆలోచనలో పడ్డారు. ఇన్నిరోజులు బోర్లకు దూరంగా ఉన్నా.. ఇప్పుడు క్రమంగా వాటి వైపు మల్లుతున్నారు. సాగునీరు అందే దారి లేక వ్యవసాయ పొలాల్లో బోర్లు వేయించే పనిలో పడ్డారు.



పెరుగుతున్న రసాయనాల వాడకం.. తగ్గుతున్న భూసారం

పెరుగుతున్న రసాయన ఎరువుల వినియోగం సమగ్ర నీటి యాజమాన్య పద్ధతులు పాటించకపోవడం, సహజ ఎరువుల వాడకం పూర్తిగా తగ్గించడంతో ఏటా భూమిలో రసాయనాల ప్రభావం పెరిగి భూసారం తగ్గుతోంది. రసాయనాల గాడత ఏటా పెరిగిపోతున్న తీరుతో భూములు పూర్తిగా సారం కోల్పోయి రానున్న కాలంలో చవుడు భూములుగా మారిపోయే ప్రమాదం ఉంది. సాంకేతిక పరిజ్ఞానం రోజు రోజుకు పెరుగుతున్నప్పటికీ రైతులకు దీనిపై అవగాహన కల్పించడం లేదు. ఈ రెడీమేడ్ వ్యవసాయంతో భవిష్యత్తులో భూములు పంటలకు అనువుగా ఉండే పరిస్థితి లేదని వ్యవసాయ శాస్త్రవేత్తలు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికే రైతులు దిగుబడి అధికంగా రావాలంటూ ఎరువులు, పురుగు మందులు గతంకంటే రెట్టింపుగా వినియోగిస్తుండటంతో దీర్ఘకాలంలో భూముల సారంపై ప్రభావం పడనుంది.

నవతెలంగాణ

సూర్యాపేట

సోమవారం | జూన్ 24, 2024 | www.navatelangana.com

ఉజ్జీవ ఆదివారపు ఆరాధన సభ



నవతెలంగాణ-చివ్వెంల

మండల పరిధిలోని ఖాసీంపేట గ్రామంలో ఆదివారం బేతెస్థ మినిస్ట్రీస్ ఉజ్జీవ ఆదివారపు ఆరాధన సభను బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్, కరుణ శ్రీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగీకులుగా పాస్టర్ ఎన్‌జీ.రాఫా పాల్గొని క్రీస్తు బోధనలు ప్రవచనాలు భక్తులకు బోధించారు. అనంతరం రోగుల కొరకు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. సుమారు 600 మంది భక్తులు ప్రార్ధనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ కొమ్ము హెూసన్నా, పి. జాన్ మార్క్, తీతు, యేసుపాదం, కళింగ రెడ్డి, సుధాకర్, అబ్రహాము, పేతురు, బాబు, కిరణ్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో అధికారులు తప్పక పాల్గొనాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో అధికారులు తప్పక పాల్గొనాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా జరుగుతుందని ఆయన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తు దారునికి కంపల్సరిగా రసీదు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. మండల స్థాయిలో వచ్చే దరఖాస్తులకు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, దరఖాసుదారులకు స్పష్టమైన వివరణ ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా మండల స్థాయిలో జరిగే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పక హాజరుకావాలని హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు.





యథేచ్ఛగా.. వక్ఫ్ బోర్డు స్థలం కబ్జా !

- ధరణిలో వక్ఫ్ బోర్డు స్థలంగా నమోదు
- నకిలీ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్లు
- నిద్రావస్థలో జిల్లాబాసులు
- స్థలాన్ని గుర్తించి హద్దులు పెట్టాలి: ముస్లిం సంఘాలు
- మైనార్టీ నిరుపేదలకు స్థలం కేటాయించాలి :
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలో నడిబొడ్డున ఉన్న వక్ఫ్ బోర్డు స్థలం కబ్జాలతో అన్యాక్రాంతం అవుతోంది. కోట్లాది రూపాయల విలువ చేసే భూమిపై కబ్జాదారుల నజర్ దీనిపైనే పడింది. ఇప్పటికే కొద్దికొద్దిగా స్థలం కబ్జాలకు గురై ఎకరం 20 గుంటల స్థలం రానురాను కుదించుకుని పోతోంది. ఆనాటి కాలం నుండి ఇప్పటి వరకు స్థలాన్ని ముతవల్లి కొద్ది కొద్దిగా విక్రయిస్తూ వస్తున్నాడు. వాస్తవానికి వక్ఫ్ బోర్డు స్థలం రిజిస్ట్రేషన్ అయ్యే అవకాశాలు ఉండవు. కాగా కొనుగోలు చేసిన వారు నకిలీ డాక్యుమెంట్‌లను సృష్టించి సర్వే నెంబర్‌కు బై నెంబర్లు వేయించుకుని రిజిస్ట్రేషన్‌లు చేయించుకుంటున్నట్లు సమాచారం. దీంతో తమ దగ్గర ఉన్న కాగితాలు చూపెట్టి కొందరు వక్ఫ్ స్థలంలో కడిలు బాదడం చేస్తుండగా ఇంకొందరు బౌండరి కడుతుండగా మరికొందరు మాత్రం ఏకంగా రూమ్‌లు వేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. పట్టణ నడిబొడ్డున ఉన్న వక్ఫ్ బోర్డు స్థలంలో ఈ తతంగం జరుగుతున్నా సంబంధిత అధికారులు నిద్రావస్థలో ఉన్నారన్న ఆరోపణలున్నాయి.

ఈ క్రమంలో పరిశీలిస్తే.. పట్టణంలోని కొత్త ఫైర్ స్టేషన్ వద్ద ఉన్న కిరాణం ఫ్యాన్సీ భవనం పక్క వీధిలో పీర్ల కొట్టంకు సంబంధించిన 639 సర్వేనెంబర్‌లోని 1.20 గుంటల విస్తీర్ణం గల భూమి వక్ఫ్ బోర్డ్ గెజిట్‌గా నమోదై ఉన్నది. అదేవిధంగా సర్వే కమిషన్ రిపోర్ట్ కూడా వక్ఫ్ బోర్డు స్థలంగా నమోదైనదని తేల్చిచెప్పింది. రెవిన్యూ రికార్డులో కూడా ఇనామ్ ల్యాండ్‌గా ఓఆర్‌సి సర్టిఫికెట్ పీర్ల కొట్టం పేరు మీద నమోదు అయి ఉన్నది. ఇదిగాక గతంలో కూడా లోకాయుక్త ఆదేశాలతో 639 సర్వేనెంబర్ రెవిన్యూ, వక్ఫ్ బోర్డు వారు సంయుక్తంగా సర్వే చేశారు. ఇప్పటికి కూడా ఈ స్థలం ధరణి వెబ్సైట్‌లో వక్ఫ్ బోర్డ్‌కు చెందిన స్థలంగానే ఉంది. కాగా ఆనాడు కలెక్టర్, ఆర్డీవో, ఎమ్మార్వో, జిల్లా సర్వేయర్, మండల సర్వేయర్‌ల సర్వే రిపోర్ట్ ప్రకారం 639 సర్వే నెంబర్‌ని వక్ఫ్ బోర్డుగా గుర్తించడం జరిగింది. అయినప్పటికీ కొంతమంది నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లు క్రియేట్ చేసుకుని కోర్టుల చుట్టు తిరుగుతున్నారు. అయితే కబ్జాదారులు తెచ్చుకున్న డాక్యుమెంట్‌లో గల సర్వే నెంబర్‌కు పీర్ల కొట్టం సర్వేనెంబర్‌కు సంబంధం లేదని ముస్లిం వర్గాలు బలంగా వాదిస్తున్నారు.

లీజ్‌కు ఇచ్చిన స్థలాన్ని అమ్ముకుంటున్న ముతవల్లి..

పూర్వ కాలం నుండి ప్రతి సంవత్సరం పీర్ల పండుగ నిర్వహించడానికి గాను ఆనాడు ముతవల్లిలకు వక్ఫ్ బోర్డు ఆదాయ వనరుల కోసం కొన్ని సంవత్సరాల వరకు వారికి వక్ఫ్ బోర్డు స్థలాలను లీజ్‌కు ఇవ్వడం జరిగింది. కాగా ఇట్టి స్థలంలో కేవలం పంటలు పండించి దాని పైన వచ్చే ఆదాయంతో పీర్ల పండుగను ప్రతి సంవత్సరం నిర్వహించాలని నిబంధనలు ఉన్నాయి. ఇది గాక ఎట్టి పరిస్థితుల్లో స్థలం అమ్మకూడదని అలా చేస్తే వక్ఫ్ బోర్డు కఠిన చర్యలు తీసుకుంటుందనే నిబంధన పొందుపరిచింది. సూర్యాపేట జిల్లాగా మారిన తర్వాత భూముల ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో ముతవల్లి డబ్బుల ఆశకు స్థలాన్ని కొద్దీ కొద్దిగా అమ్ముకుంటూ వస్తున్నాడు. ఒకసారి వక్ఫ్ అధికారులు ఈ ముతవల్లి బాగోతం తెలిసి సస్పెండ్ కూడా చేశారు. ఆ తర్వాత పొలిటికల్ ఇన్ఫ్యూలెన్స్ ఉపయోగించి తిరిగి మళ్ళీ ముతవల్లి పోస్టు తెచ్చుకున్నాడు. ఇదిలావుండగా స్థలం అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు గాను ఇదే స్థలంలో నిరుపేద ముస్లింల కోసం డబల్ బెడ్ రూమ్‌లు నిర్మించి ఇవ్వాలని ఆనాడు మంత్రి జగదీష్‌రెడ్డి భావించి శంకుస్థాపన ఏర్పాట్లు చేశారు. కానీ ముతవల్లి అక్కడికి వచ్చి ఈ స్థలం తన పేరునా లీజుకు ఉందని చెబుతూ ఆనాడు అతని కుటుంబ సభ్యులతో ఆ స్థలంలో టెంట్ వేసి నిరసనకు దిగాడు. దీంతో ఆనాడు రెవెన్యూ అధికారులు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలకు బ్రేక్ వేశారు. ఇప్పుడు తాజాగా స్థలంలో ఫెన్సింగ్‌లు వెలుస్తూ ఉన్నాయి. అయితే వక్ఫ్ అధికారులు ఇక్కడ ఎలాంటి నిర్మాణాలకు అనుమతి ఇవ్వలేదని పేర్కొంటున్నారు.

స్థలాన్ని గుర్తించి హద్దులు పెట్టాలి: ముస్లిం సంఘాలు

639 సర్వే నెంబర్‌లో గల పూర్తి స్థలాన్ని గుర్తించి సరి హద్దులు పెట్టాలని యుసిఫియా మజీద్ ఇమాం, ముఫ్తి అస్రర్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఖాజా ఇస్రార్ అహమ్మద్‌లు కోరుతున్నారు. వక్ఫ్ భూములను అమ్మకూడదు, కొనకూడదని చట్టం ఉండగా కొంతమంది అక్రమ కాగితాలను సృష్టిస్తూ భూములు ఆక్రమించుకోవాలని చూస్తున్నారని దీనిని పై జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, తెలంగాణ స్టేట్ వక్ఫ్ బోర్డ్ సీఈవో, జిల్లా కలెక్టర్, ఆర్డీవో, సబ్ రిజిస్టర్‌లకు ఈ అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు.



మైనార్టీ నిరుపేదలకు స్థలం కేటాయించాలి : సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

వక్ఫ్ బోర్డు స్థలాలు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలి. ఈ స్థలాన్ని నిరుపేద ముస్లింలకు కేటాయించి డబల్ బెడ్ రూమ్‌లు కట్టించి ఇవ్వాలి. స్థలం కబ్జా కాకుండా వక్ఫ్ బోర్డుతో పాటు ప్రభుత్వం కూడా దీనిపై చర్యలు తీసుకోవాలి. లేని పక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టి మైనార్టీ వర్గాలకు స్థలం దక్కే విధంగా కార్యాచరణ రూపొందిస్తాం.



దామోదర్‌రెడ్డి కృషి మరువలేనిది

- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎస్)

తన గెలుపునకు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి చేసిన కృషి మరువలేనిదని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నెమ్మికల్‌లో జిల్లా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్నను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. బీసీల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి కృషి చేస్తుందని మున్నూరు కాపులు ఏ పార్టీలో ఉన్నా నమ్మకంగా పనిచేస్తారని అన్నారు. తన గెలుపునకు మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఎనలేని కృషి చేశారని ఆయన తనయుడు సర్వోత్తమ్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో చట్ట సభలకు తీసుకుపోవడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ మున్నూరు కాపులు కాంగ్రెస్ పార్టీతోనే ఎక్కువగా కలిసి ఉండాలని వారి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మున్నూరు కాపులలో పేదవారిని గుర్తించి వారి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తామని అన్నారు. తీన్మార్ మల్లన్నకు పట్టభద్రులు పెద్ద ఎత్తున పట్టం కట్టారని 34 నియోజకవర్గాలకు తీన్మార్ మల్లన్న ప్రాతినిధ్యం వహిస్తున్నాడని అన్ని నియోజకవర్గాలలో అందరిని సమన్వయపరచుకొని ముందుకు వెళ్లాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న, ఏఐసీసీ నాయకులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కొప్పుల వేనారెడ్డి, మున్నూరు కాపు సంఘం మహాసభ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి రమేష్, రామసాని శ్రీనివాస్, ఎలిమినేటి అభినయ్, మానేపల్లి లక్ష్మయ్య, రమసాని రమేష్ దేగల కృష్ణ, దేగల రమేష్, పట్టల వెంకటేశ్వర్లు, శ్రవణ్, బీరవెల్ రవీందర్ రెడ్డి, మిరియాల కృష్ణమూర్తి, దిలీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రజాయుద్ధ పోరుకెరటం చంద్ర ఎల్లన్న

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ప్రజాయుద్ధ పోరుకెరటం చంద్ర ఎల్లన్న అని ఆయన స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ తెలిపారు. ఎల్లన్న బూటకపు ఎన్కౌంటర్లో అమరత్వం చెంది నేటికీ 28 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విక్రమ్ భవన్లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి మాట్లాడారు. ఎల్లన్న చిన్నతనం నుండి ఎర్ర జెండా పట్టి ప్రజల కోసం పోరాడన్నారు. ఇల్లందు ప్రాంతంలో అనేకమంది నిలువ నీడలేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, పోడు భూములు ఇప్పించి ప్రతి గుడిసెపై ఎర్రజెండాను ఎగరవేసి ఇల్లందు ప్రాంతాన్ని విప్లవ విముక్తి ప్రాంతంగా ఏర్పాటు చేయడంలో ఎల్లన్న పాత్ర అనిర్వచనీయమైనది అన్నారు. ఎల్లన్న స్ఫూర్తితో సూర్యాపేట జిల్లాలో ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్,పార్టీ డివిజన్ నాయకులు సయ్యద్,రాంజీ, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు చంద్రకళ, ఉపాధ్యక్షులు సూరం రేణుక,జయమ్మ, పిడిఎస్యు నాయకులు విజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన ఎంపీపీ, వైస్ ఎంపీపీ

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

మాజీమంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి, కొప్పుల వేనారెడ్డి సమక్షంలో సూర్యాపేట మండల ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్ నాయుడు, గోగిరెడ్డి వెంకటరెడ్డి, బొడ్డు రవీందర్, కందుల కుశలవ రెడ్డి, సూరం దామోదర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, వెంకటరెడ్డి, మోహన్ రెడ్డి, బీరవోలు లక్ష్మారెడ్డితో పాటు సుమారు 100 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారికి కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు గనుల ప్రయివేటీకరణను ఆపాలి



సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

బొగ్గు గనులను ప్రయివేటు సంస్థలకు అమ్మాలని చూస్తున్న మోడీ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం దగ్గర పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోడీ దిష్టిబొమ్మ దహనం చేసి మాట్లాడారు. మోడీ గత పది సంవత్సరాలు ప్రధానమంత్రిగా ఉండి ప్రభుత్వ సంస్థలను మొత్తం అంబానీ, ఆదానీలకు కట్టబెట్టి నేడు మరోసారి బొగ్గు గనులను ప్రయివేటుపరం చేయాలని ఆలోచన చేసి, అందులో భాగంగానే తెలంగాణలోని సింగరేణి బొగ్గుగనులను ప్రయివేటుపరం చేసేందుకు పన్నుతున్న కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. అదేవిధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ సమావేశపరిచి గెజిట్ విడుదల చేసి బొగ్గు గనుల వేలాన్ని ఆపాలని కేంద్ర ప్రభుత్వానికి పంపాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా ప్రవర్తిస్తే రాష్ట్ర ప్రభుత్వంపై కూడా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ జిల్లా నాయకులు కారిగుల వెంకన్న,పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ డివిజన్ నాయకులు సయ్యద్, పిడమర్తి లింగయ్య, ఐఎఫ్టియు నాయకులు రాంజీ, పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు చంద్రకళ, ఉపాధ్యక్షులు సురం రేణుక, కోశాధికారి జయమ్మ , పద్మ ,ఐతరాజు పద్మ, పిడిఎస్యు నాయకులు బన్నీ తదితరులు పాల్గొన్నారు.



వితంతువులపై వివక్షను రూపు మాపాలి

నవతెలంగాణ-మద్దిరాల

వితంతువులపై వివక్షను రూపుమాపాలని సిఎస్‌ఏ సాంఘీక సేవా సంస్థ కో ఆర్డినెటర్స్ రమ, శిరీషలు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రెడ్డిగూడెంలో అంతర్జాతీయ వితంతువు మహిళా దినోత్సవ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో భర్త చనిపోయిన స్త్రీలకు పసుపు, కుంకుమ, బొట్టు, గాజులు ధరించ కూడదనే మూడాచారాన్ని విడనాడాలని కోరారు. భర్తతో వచ్చేది పుస్తె మట్టెలు మాత్రమే కానీ బొట్టు గాజులు కావని అన్నారు. వితంతువులకు చేతనైతే సహాయం చేయాలి తప్ప శుభకార్యాలకు పనికిరారు అనే వివక్ష చూపకూడదు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌ఏ సాంఘీక సేవా సంస్థ సభ్యులు నాగెల్లి నిర్మల, ఎడ్ల ఉమ,వాస మరియమ్మ, ఈర్లాల నిరోశ , పూలమ్మ భూపతి మౌనిక, తునికి మన్విత, బరపటి మంగమ్మ, రేణుక బరపటి వెంకటమ్మ, గంగమ్మ,బొంకూరి సునీత తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ షాక్‌తో ఒకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-చింతలపాలెం

విద్యుత్ షాక్ తగిలి ఒకరికి తీవ్ర గాయాలయిన ఘటన మండల పరిధిలోని గుడి మల్కాపురం వద్ద ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గుడి మల్కాపురం గ్రామనికి చెందిన పొలోజు శివరామయ్య చారి(50) ట్రాన్స్ఫార్మర్ ఫీజు వేస్తుండగ విద్యుత్ షాక్ తగిలిందని తెలిపారు. పరిస్థితి విషమంగా ఉండడంతో చికిత్స కొరకు సూర్యాపేట ఆస్పత్రికి తరలించినట్టు తెలిపారు.

రైతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండ

ఏకకాలంలో రూ.2 లక్షల రైతు రుణమాఫీ చారిత్రాత్మక ఘట్టం

మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



నవతెలంగాణ-సూర్యాపేట

రైతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేయడం చారిత్రాత్మక ఘట్టమని మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీ నిర్ణయాన్ని హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం స్థానిక రెడ్‌హౌజ్‌లో మంత్రివర్గ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన అనంతరం వారు మాట్లాడారు. రైతు బిడ్డగా, సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గా రైతన్నకు అండగా ఉంటా అని దామోదర్ రెడ్డి పేర్కొన్నారు. వ్యవసాయం పండుగలా, రైతేరాజు అనే నినాదాన్ని నిజం చేస్తామని తెలిపారు. మాట ఇస్తే మడమ తిప్పని పార్టీ ఏదైనా ఉంది అంటే అది కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. ఏరువాక పౌర్ణమి రోజునే రైతులకు రుణమాఫీ బరువు దించిన ప్రభుత్వానికి, రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి రైతుతో కలిసి సంబరాలు చేసుకోవాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు నిచ్చారు. రుణమాఫీ విధి విధానాలు ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి, పౌరసరఫరాల, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు మంత్రి వర్గ మండలికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణా రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు అంజాద్ అలీ , కౌన్సిలర్లు, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎన్‌యతస్‌యుఐ, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, మండల, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ నిర్ణయం పట్ల హర్షం

నవతెలంగాణ-కోదాడరూరల్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల వరకు రైతులు బ్యాంకు రుణాలను మాఫీ చేయాలని క్యాబినెట్ మీటింగ్‌లో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల కోదాడ పీఏసీఎస్ చైర్మెన్ ఓరుగంటి శ్రీనివాస రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు దఫాలుగా రుణమాఫీ విడతల వారీగా చేయడంవల్ల అవి వడ్డీకే సరిపోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని రైతుల సంక్షేమం కోసం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందన్నారు. పిఎసిఎస్ పరిధిలో లో 2018 డిసెంబర్18 నుండి 2023 డిసెంబర్ 9 వరకు 2381 రైతుల కు చెందిన 11 కోట్ల రూపాయలు మాఫీ కానున్నాయని ఆయన తెలిపారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
సోమవారం | జూన్ 24, 2024 | www.navatelangana.com

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-రాజపేట

రాజాపేటమండలం పాముకుంట గ్రామంలో ఇటీవల ఓ వ్యక్తి అనారోగ్యంతో మరణించడం జరిగింది. అతని కుటుంబాన్ని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా ఇటీవల కాలంలో మరణించిన చాంద్‌పాషా



కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడుగొల్లపల్లి రాంరెడ్డి, చింతలపూరి భాస్కర్‌రెడ్డి, ఎడ్ల బాలలక్ష్మి,సట్టు తిరుమలేష, సందిల భాస్కర్ ,నరేష్ రెడ్డి, రేగు సిద్దులు, బూర్గు సతీష్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం పాముకుంట గ్రామంలో మరణించిన కుటుంబాలను ఆదివాంం మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఛాన్మియ కుటుంబసభ్యులకు ఆర్థికసాయం చేశారు.మాజీ ఎంపీటీసీ సభ్యులు రంగసాయిలుకుమార్‌రంగ లక్ష్మణ్‌గౌడ్‌కు నివాళులర్పించారు.కుటుంబసభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు గొల్లపల్లి రామ్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేశ, సందిల భాస్కర్‌గౌడ్, రేగు సిద్దులు,ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







శ్రీసాయి పాల ఉత్పత్తి సహకారసంఘం చైర్మెన్‌గా ఇక్కిరి నర్సింహులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో శ్రీ సాయి పాల ఉత్పత్తి సహకర సంఘం చైర్మెన్ ఎన్నికలలో ఇక్కిరి నర్సింహులుగా ఆదివారం ఏకగ్రవంగా చైర్మెన్‌గా ఎన్నుకున్నారు.మారుజొడు చంద్రయ్య, కూరాకుల రేణుక, సంఘం డైరెక్టర్లుగా గెలుపొందారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గ్రామ ప్రజలు నూతన కమిటీని అభినందించారు.

ఎన్‌టీఏను రద్దు చేయాలి

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

నీట్ పరీక్షను రద్దుచేసి, మళ్ళీ నిర్వహించాలని ఎన్‌టీఏను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు దాసరి పాండు,కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం జిల్లాకేంద్రంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఆ సంఘం జిల్లా వర్క్‌షాప్ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన నుండి దేశవ్యాప్తంగా 15 రాష్ట్రాల్లో 70 ఉద్యోగ పరీక్షలు నీట్ పరీక్షతో సహా లీకయ్యాయని, ఫలితంగా రెండు కోట్ల మంది విద్యార్థుల జీవితాలు గందరగోళంలో నెట్టివేయబడ్డాయన్నారు.దీనికి పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వం వహించాలని డిమాండ్ చేశారు.నీట్ పరీక్ష నిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ను రద్దు చేయాలని,ఎన్నికల ఫలితాల రోజే అనుకున్న సమయానికంటే పదిరోజులు ముందుగా నీట్ రిజల్ట్ ప్రకటించడడం,బీహార్, గుజరాత్ లో ఒకే కేంద్రంలో అనేకమందికి ర్యాంకులు వచ్చాయన్నారు.నీట్ రాసిన విద్యార్థులు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తున్న మోడీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా గొరిగే సోములు,జిల్లా సహాయ కార్యదర్శి మాయకృష్ణ, తుర్కపల్లి సురేందర్, బోడ బాగ్యసుబ్బురు సత్యనారాయణ, గ్రామపంచాయతీ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ళ గణపతిరెడ్డి, రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, పోతరాజు జహంగీర్ ,మంచాల మధు, బందెల భిక్షం, కూరెళ్ల నరసింహ,నాయకులు తూటి వెంకటేశం,బండ శ్రీశైలం శ్రీను పాల్గొన్నారు.



అభివృద్ధికి నోచని అర్బన్‌కాలనీ

- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శ్రమదానం

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్



అర్బన్‌కాలనీ అభివృద్ధికి నోచుకోవడం లేదని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. ఆదివారం భువనగిరి పట్టణకేంద్రంలోని అర్బన్‌కాలనీలో శ్రమదానం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్బన్‌కాలనీలో మోరీలు, విద్యుత్‌దీపాలు సరిగా లేకపోవడంతో కాలనీవాసులంతా ఇబ్బందులు పడుతున్నారన్నారు కాలనీలో స్కూల్‌గ్రౌండ్,పిల్లలు ఆడుకునే ఆటస్థలంలో కూడా చెట్లు పెరగడంతో అక్కడ ఉన్న కాలనీవాసులు ఇంటి నుండి బయటికి రావాలంటే పాములు, పురుగులు, పందులు రావడంతో గురవుతున్నారన్నారు.వర్షాకాలం వార్డులో సంబంధించిన పరిసరాలను శుభ్రంగా ఉంచడం, క్రిమీసంహారణి మందులను,బ్లీచింగ్ లాంటివి వేసి మున్సిపాలిటీ శుభ్రంగా ఉండేటట్లు చూడాలని కోరారు.కాలనీలో రేషన్ దుకాణం ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు సబ్‌సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.అర్బన్ కాలనీ అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నదన్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మున్సిపాలిటీ ఎప్పటికప్పుడు సరిచేయాలని కోరారు.కాలనీ సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయకృష్ణ, వల్దాస్‌అంజయ్య, చింతలశివ, రియాజ్, ఎండీ నేహాల్, అఖిమ్, జావీద్, నుమాన్, జీవన్, పవన్, వెంకట్ పాల్గొన్నారు.



ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేసిన నాయకులు

నవతెలంగాణ-రామన్నపేట

మండలకేంద్రంలోని సుభాష్‌సెంటర్‌లో శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి బీజేపీ జిల్లా కార్యదర్శి పట్నం శ్రీను ఆధ్వర్యంలో ఆదివారం పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్యామప్రసాద్ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, మండల ప్రధానకార్యదర్శి మిర్యాల రాజ్‌కుమార్, కార్యదర్శులు రావుల నరేష్, ఏనూతుల సురేష్, బీజేవైఎం నాయకులు దూలం విజయ్‌కుమార్, రవ్వ ఉదయ్‌కిరణ్, కొమిర ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

వర్తక, వ్యాపార సంఘం అధ్యక్షునిగా వెంకటేశ్వరాచారి

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట పట్టణానికి చెందిన వ్యాపారులు ఆదివారం ఓ ఫంక్షన్‌హాల్‌లో సమావేశమై నూతన పట్టణ సమస్త వ్యాపారసంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా కన్నెకంటి వెంకటేశ్వరాచారి, ప్రధాన కార్యదర్శిగా ఎంఏ వాహిద్, ఉపాధ్యక్షులుగా వనంభిక్షం, తమ్మిశెట్టి సందీప్, కోశాధికారిగా కల్లూరి నగేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కన్నకంటి వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ సంఘాన్ని బలోపేతం చేయడమే కాక వ్యాపారస్తుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణం చెందిన వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.





జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పంపిణీ ప్రక్రియ చేపట్టాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పంపిణీ ప్రక్రియ చేపట్టాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆలేరు మండల ప్రధాన కార్యదర్శి గంగదారి శ్రావణ్‌కుమార్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో ఆదివారం ప్రకాష్‌గార్డెన్ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు పేరుకు మాత్రమే ఇళ్ల స్థలాల పట్టాలిచ్చారన్నారు. కానీ అవి పంపిణీకి నోచుకోకపోవడం చాలా బాధాకరమన్నారు.ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య వెంటనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తూ పంపిణీకి శ్రీకారం చుట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యులు చింతకింది కృష్ణ, జర్నలిస్టులు జహంగీర్‌ఖాన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని వెల్లంకి గ్రామజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1998-1999 ఎస్ఎస్‌సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లో భాగంగా మండల కేంద్రంలోని అమృతవనం గార్డెన్స్‌లో ఆదివారం సిల్వర్ జూబ్లీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు విద్య బోధించిన ఉపాధ్యాయులను తౌటం భిక్షపతి, కందకట్ల జానయ్య, అక్షితరెడ్డి, యాదగిరి రెడ్డి, నర్సింహ; ప్రభాకర్‌శర్మను ఘనంగా సత్కరించారు.డాక్టరేట్ పొందిన నకిరేకంటిఅశోక్‌ను ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం విద్యార్థులు ఒకరికొకరు ఆలింగం చేసుకుంటూ యోగక్షేమాన్ని, జీవన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి దశలో చేసిన చిలిపిచేష్టలు మధురజ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మురిసిపోయారు. వెల్లంకి పాఠశాల గ్రామంలో 1974 సంవత్సరంలో ప్రారంభమైందని నేటి వరకు 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్‌జూబ్లీ జరుపుకుంటున్నట్లు పూర్వ విద్యార్థులు తెలిపారు. కంబాలపల్లి యాదగిరి కన్వీనర్‌గా, డాక్టర్ ఎన్.అశోక్,కో కన్వీనర్‌గా వ్యవహరించిన ఈ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు కందాల దేవేందర్, తాటి నరేందర్, గంజి విజయ్ కుమార్, కొంగరి రాజేశ్వరి, రుద్ర ఉమాదేవి, మిర్యాల సుజాత, బెల్లి మాధవి, రుద్ర రమాదేవి, కావలి పాండు, అవనగంటి భిక్షపతి, గోధుమల శివప్ప, నంద్యాల ఉమారాణి, పోషబోయిన శ్రీను, జింక గోవర్ధన్, పొన్నూరు శివాచారి, కంటి కుమారస్వామి, మాదూరి రామారావు, తాటిపాముల సుమలత, పవిత్ర, రాజేశ్వరి, పద్మ, పార్వతమ్మ, జయమ్మ, ధనలక్ష్మి, బాలమణి, నీలావతి, గిరిజ, రామకృష్ణ, ఎస్‌కె.జానీమియా, సీతా బాలరత్నం, పి.వెంకట్‌రెడ్డి, కుంభం మహిపాల్‌రెడ్డి, భాస్కర్, భీమనబోయిన రాజు, పి.వెంకట్‌రెడ్డి,పి.రాంరెడ్డి, తాటిపాముల గణేష్, పరమదీప శ్రీలత, అంబటి బాలరాజు, గట్టు రాజు, పున్నరాజు శ్రీధర్, అంకం ఆనందం, ఆదిరెడ్డి, సత్యనారాయణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



విద్యుద్ఘాతమై పాడి గేదె మృతి

నవతెలంగాణ-అడ్డగూడూర్

విద్యుత్ షాక్‌కు గురై పాడిగేదె మృతి చెందిన సంఘటన వెల్దేవి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. అడ్డగూడూరు మండలపరిధిలోని వెల్దేవి గ్రామంలో పిల్లి వెంకన్నకు చెందిన పాడి గేదె ముత్యాలమ్మ గుడి దగ్గర ఉన్న ట్రాన్స్‌ఫారం చుట్టూ ఫెన్సింగ్ లేకపోవడంతో పాడి గేదె మేత మేస్తూ ట్రాన్స్‌ఫారం లైను తాకడంతో అక్కడికక్కడే మృతి చెందింది.గేదె విలువ సుమారు రూ.50 వేలు ఉంటుందని బాధిత రైతు వాపోయాడు.



ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి కేటాయించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు రెండవ దశ మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి కేటాయించాలని ఆలేరు కురుమ సంఘం మండల అధ్యక్షుడు బండ పర్వతాలు కోరారు.ఆదివారం మండలంలోని టంగుటూరు గ్రామంలో కురుమసంఘం మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు బండ పర్వతాలు మాట్లాడుతూ ప్రజాసేవలో ముందుండి ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ పలువురు పేద ప్రజలను ఆదుకుంటున్న బీసీ, కురుమ సామాజిక వర్గానికి చెందిన ఆలేరు ఎమ్మెల్యే మంత్రి పదవికి అర్హుడన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు జన్నె భిక్షపతి, బండి నాగరాజు,బండ వీరమల్లు,ప్రధాన కార్యదర్శి జుకంటిరమేశ్,సలహాదారులు పిక్కశ్రీనివాస్, మంగ నర్సింహులు, కూళ్ల నర్సింహులు పాల్గొన్నారు.

నాటుసారా నిషేధానికి కృషి

- ఆలేరు ఎక్సైజ్ సీఐ దీపిక

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు ఎక్సైజ్ పరిధిలో నాటు సారా నిషేధానికి కృషి చేస్తున్నామని ఆలేర్ ఎక్సైజ్ సీఐ దీపిక తెలిపారు. తెలంగాణ ఎక్సైజ్ డైరెక్టర్ ,నలగొండ ఎక్సైజ్ డెప్యూటీ కమిషనర్, యాదాద్రి జిల్లా ఎక్సైజ్ ఆదికారి ఆదేశాల మేరకు ఆలేరు ఎక్సైజ్ అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. శనివారం ఆలేరు మండలం కందిగడ్డతండా, సేవాలాల్‌తండా, పుటాగూడెం తండా(రాజపేట), తుర్క పలిలోని శ్రీనివాసపురంలో తనిఖీలు చేశారు. కందిగడ్డతండా లోని ఒక వ్యక్తి పై మొదట కేసు నమోదైన తర్వాత కూడా తిరిగి నాటుసారా కేసులో పట్టుబడడంతో అతనికి బ్రీచ్ కింద రూ.లక్ష జరిమానా విధించారు.ఈ సందర్భంగా ఎక్సైజ్‌సీఐ దీపిక మాట్లాడుతూ నాటుసారా అమ్మిన వ్యక్తుల మీద తగిన చర్యలు తీసుకుంటామన్నారు.యాదగిరిగుట్ట, ఆలేరు మండలాల్లో దాడులు నిర్వహించి గంజాయి తాగే వారి పైన ప్రత్యేకనిఘా ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐలు నిరోష, విజయ్, సిబ్బంది సమీకుమార్, రంగయ్య, ఇమామ్, కిమియ, బాలరాజు, విజయ, మంజుల, అనిత పాల్గొన్నారు.





కేఫ్ గోల్డెన్ జూబ్లీ టీ పాయింట్‌ను ప్రారంభించిన ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలకేంద్రంలో ఆదివారం కేఫ్‌గోల్డెన్ జూబ్లీ టీ పాయింటును ఆలేరు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత స్వయం ఉపాధిని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాస్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ,ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నీలం వెంకటస్వామి,ఒకటవ వార్డు కౌన్సిలర్ చింతలపాని సునీత శ్రీనివాస్‌రెడ్డి , సింగిల్ విండో డైరెక్టర్ కటగోమ్ముల సాగర్ రెడ్డి ,కాంగ్రెస్ ,పట్టణనాయకులు కంధగట్ల నరేందర్,వల్లెపు ఉప్పలయ్య,ముదిగొండ శ్రీకాంత్,పోరెల్ల సతీష్, మల్లెల శ్రీకాంత్, అంగిడి ఆంజనేయులు, మన్నె సంతోష్, బీజన భాస్కర్, ఆలేటి పాండు, కాసుల భాస్కర్, మెరుగు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి

సోమవారం | జూన్ 24, 2024 | www.navatelangana.com

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలంలోని చల్లూరు గ్రామానికి చెందినచెంచు ఐలయ్య ఇటీవల అనారోగ్యానికి గురై మరణించడం జరిగింది. అతని కుటుంబానికి చల్లూరు కురుమ సంఘం నాయకులు చెట్యూరికుమార్ ఆధ్వర్యంలో రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ మీసా బాల మల్లయ్య, కులపెద్దలు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



మహిళా కూలీలకు సాయం అందజేసిన ఎమ్మెల్యే సామేలు

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మండలం అనాజిపురం రోడ్డు మార్గంలో వెళ్తున్న మందుల సామేలు రోడ్డు పక్కన ఉన్న పొలంలో రైతు మహిళా కూలీలను చూసి కారు ఆపి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహిళా కూలీలకు రూ.10వేలు సాయంగా అందజేశారు. దీంతో మహిళా కూలీలు ఎమ్మెల్యే సామేలు మాతో మాట్లాడి సహాయం చేసినందుకు సంతోషం వ్యక్తం చేశారు.





పాలు పోయకుండా పాడి రైతుల నిరసన

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం రేణికుంట గ్రామంలో నార్మల్ మదర్ డెయిరీ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఎన్నికలు నిర్వహించాలని సంఘం డైరెక్టర్లు, సభ్యులు ఆదివారం ఉదయం పాలు పోయకుండా పాల సెంటర్ వద్ద నిరసన వ్యక్తం చేశారు.చైర్మెన్ మినిట్స్ బుక్స్, బైలాబుక్స్ ఇవ్వకుండా అతని ఇంటి దగ్గరే పెట్టుకుని సంఘం వద్దకు రాకుండా కాలయాపన చేస్తూ మరలా అతన్నే చైర్మెన్ చేయాలని సభ్యులను, డైరెక్టర్లను ప్రలోభ పెడుతూ ఎన్నికలు నిర్వహించకుండా నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు.వెంటనే డైరెక్టర్లు, చైర్మెన్ ఎన్నిక జరిపించాలని పాలసంఘం సెక్రెటరీని కోరారు. సంఘం ఎన్నికల అధికారులు స్పందించి వెంటనే ఎన్నికలు పారదర్శకంగా జరిగే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోర వీరయ్య, పోసుగొండ రాములు, బుడిగ శ్రీను, గుర్రం మల్లయ్య, బొద్దుల చంద్రయ్య, రావుల సిద్దులు, పుప్పాల సిద్దులు, రంగ మైసగౌడ్, ఐరన్ నర్సింహులు, గుర్రం ఇస్తారి, శీలం రాజిరెడ్డి, ఐరన్ తిరుపతి, గౌడ భాస్కర్, శ్రీధర్‌రెడ్డి, కోరే కృష్ణ, ఇతర సభ్యులు పాల్గొన్నారు. ఈనెల చివరి తేదీలోగా ఎన్నికలు నిర్వహించాలని సంబంధిత అధికారులు తెలిపారు.

నీల అర్జున్ మరణం తీరని లోటు

నవతెలంగాణ-రాజపేట

సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు, భారత కార్మిక సంఘాల సమైక్య (ఇఫ్టు) జిల్లా సహాయ కార్యదర్శి,భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు నీల అర్జున్ మరణం తీరని లోటని ఇఫ్ట్ జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు అన్నారు.ఆదివారం అర్జున్ మృతదేహంపై పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆన మాట్లాడుతూ నీల అర్జున్ చిన్ననాటి నుండి విప్లవ రాజకీయాలను బలపరుస్తూ కార్మిక హక్కుల కోసం కోసం పోరాడన్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించి కటికదరిద్రంలో అనుభవించిన పాలకవర్గ ఆశలకు గురికాకుండా నిజాయితీ,విప్లవ నాయకుడిగా ఆలేరు రాజపేట మండలాలలో ఏ బహిరంగ సభ జరిగినా పాల్గొనే వాడన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాలలో తన పాత్రను పోషించాడన్నారు.నీల అర్జున్‌కు విప్లవ జోహార్ అర్పిస్తూ అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని చెప్పారు.



వెంకటేశ్వర స్వామి కల్యాణానికి హాజరైన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మోత్కూరు

పట్టణ కేంద్రంలోని శ్రీ పద్మాదేవి గోదాదేవి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా స్వామి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది కల్యాణానికి ఎమ్మెల్యే మందుల సామేలు విచ్చేశారు.అనంతరం ఎమ్మెల్యే సామేలుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు.ఆయనతో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ వేలపూడి వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ శారదా సంతోష్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ నాయకుడు గుండగోని రామచంద్రు, గానగని నర్సింహా, ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



మానవత్వం చాటుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

- రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైన వ్యక్తిని తన కాన్వాయ్‌లో ఆస్పత్రికి తరలింపు

నవతెలంగాణ-చివ్వెంల

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరోమారు తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఖమ్మం జిల్లా పర్యటనను ముగించుకుని ఆదివారం సాయంత్రం కూసుమంచి నుంచి హైదరాబాద్ వెళ్తున్న క్రమంలో సూర్యాపేట జిల్లాలోని చివ్వెంల మండల కేంద్రం సమీపంలో కారుని ప్రమాదవశాత్తు బైక్ ఢీకొన్న ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. సంఘటనను గమనించిన మంత్రి పొంగులేటి హుటాహుటిన తన కాన్వాయిని ఆపి తనకు చెందిన ఓ వాహనంలో క్షతగాత్రున్ని స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. స్థానిక ప్రజలు, క్షతగాత్రుని కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని మండల పోలీసులు తెలిపారు.

డిసెంబర్‌లోపు 17 బ్లాక్‌స్పాట్ పనులు పూర్తి చేస్తాం

- రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-చిట్యాలటౌన్



హైదరాబాద్ -విజయవాడ జాతీయ రహదారిపై 17 బ్లాక్ స్పాట్లను గుర్తించి రూ.325 కోట్ల వ్యయంతో పనులు ప్రారంభించి డిసెంబర్ లోపు పనులు పూర్తి చేస్తామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలో ఆదివారం తెలంగాణ శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదవ్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డిలతో కలిసి ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అనంతరం మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ప్రజలంటే ప్రాణం ,ప్రజల కోసం ప్రాణం ఇస్తాను తన జీవితం ప్రజలకే అంకితమన్నారు. నల్లగొండ, నకిరేకల్ శాసనసభ నియోజకవర్గాలు తనకు రెండు కండ్ల లాంటివని ,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.500 కోట్లతో ఆర్అండ్‌బీ రహదారులు మంజూరు చేశామని ,రానున్న నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లను ,సొంత స్థలం ఉంటే తక్షణమే ఇండ్లు మంజూరు చేస్తామని, స్థలాలు లేనివారికి ప్రభుత్వ స్థలంలో ఇళ్లు కట్టిస్తామన్నారు. రైతులకు ఆగస్టు 15లోగా 2 లక్షల రూపాయల రుణమాఫీని ఏకకాలంలో చేస్తామని, గత ప్రభుత్వం చేసిన అప్పులలో రూ.26 వేల కోట్ల బకాయిలు కట్టామని,బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ద్వారా రూ.400 కోట్లతో 80,000 ఎకరాలకు మూడు నెలల్లో నీరందిస్తామన్నారు.నల్లగొండ జిల్లాలో ఎస్ఎల్‌బీసీ సొరంగమార్గానికి, ఇతర ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ.2200 కోట్లు మంజూరు చేశారని, రూ.30 వేల కోట్లతో హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్ పనులు త్వరలో చేపట్టనున్నామన్నారు.ఆర్ అండ్‌బీ రోడ్లకు రూ.16 వేల కోట్లు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరామని తెలిపారు.చిట్యాల పట్టణ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీని ఏర్పాటు చేస్తామని, చిట్యాల ప్రభుత్వాస్పత్రిని 50 పడకలుగా దాతల సహకారంతో మార్చడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలి తెలంగాణ వెంకన్నగా పేరు తెచ్చుకున్నారని తెలిపారు.నకిరేకల్ నియోజకవర్గానికి రూ.100 కోట్లతో రోడ్లు మంజూరు చేశారన్నారు.ధర్మారెడ్డి,పిలాయిపల్లి కాలువలు పూర్తిచేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కాటం వెంకటేశం, సింగిల్ విండో చైర్మెన్ సుంకరి మల్లేష్ గౌడ్, కాంగ్రెస్ మండలఅధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,పట్టణ అధ్యక్షులు జడల చిన్నమల్లయ్య, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ,రెముడాల లింగస్వామి, కాంగ్రెస్ నాయకులు మారగోని ఆంజనేయులు, వనమావెంకటేశ్వర్లు, మేడిశెట్టి ఉమాశంకర్, ఎద్దులపూరి కృష్ణ, ఏనుగుఅంజిరెడ్డి,గంటా శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



స్నేహితురాలి కుటుంబానికి రూ.20వేల ఆర్థికసాయం అందజేసిన పదో తరగతి స్నేహితులు

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005-06 పదవ తరగతి స్నేహితులు తోటి స్నేహితురాలైన భానుమతి భర్త ఎడ్డే మహేష్ విద్యుత్ షాక్‌తో అకాల మరణం చెందారు. వారికి ఒక పాప, బాబు ఉన్నారు. విషయం తెలుసుకున్న స్నేహితులు చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి భానుమతి కుటుంబానికి అండగా ఉంటామని రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శ్రీకాంత్. ఈదుల నరేష్. రెడ్డేబోన నరేష్. ఏపూరి నరేష్. బత్తిని అనిత. ఎల్లంల శ్రీలత. తదితరులు పాల్గొన్నారు.



రేణిగుంట కాలనీ పాల సొసైటీ చైర్మెన్‌గా దశరథ

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం రేణికుంట గ్రామంలో గల రెండవ పాల సెంటర్ రేణికుంట కాలనీ పాల సెంటర్ చైర్మెన్‌గా పోసుగొండ దశరథ ఏకగ్రీవంగా ఎన్నుకయ్యారు. పాల సెంటర్ ఎన్నికల్లో నూతన డైరెక్టర్లు, చైర్మెన్‌ను ఎన్నుకున్నారు.గతేడాది చైర్మెన్‌గా చేసిన దశరథ పాలసెంటర్‌ను అభివృద్ధి దిశగా నడిపినందున వారిని మరలా ఎన్నుకున్నట్టుగా సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా చైర్మెన్ దశరథ మాట్లాడుతూ పాల సెంటర్ అభివృద్ధి కోసం పాటుపడతానన్నారు.తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న డైరెక్టర్లకు, సభ్యులకు కృతజ్ఞతలు చెప్పారు.ఈ సందర్భంగా చైర్మెన్ దశరథను రేణికుంట గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు బొద్దుల నగేష్‌కుమార్, మాజీ ఉపసర్పంచ్ బూరుగు నర్సిరెడ్డి, నీరటి బాల్‌నర్సయ్య, నాగపురి భాస్కర్, కొక్కొండ సిద్దులు, రంగ రాములు, కోరే కృష్ణ, బుడిగ శీను, రంగ సత్తయ్య, దయ్యాల ఆంజనేయులు, రవీందర్ రెడ్డి, బుడిగ వెంకటేష్, మహదేవులు మరియు ఇతర పాల సంఘం సభ్యులు డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన పాలసంఘం డైరెక్టర్లు



నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

నల్లగొండ మండలం పెద్ద సూరారం గ్రామానికి చెందిన పాలసంఘం డైరెక్టర్లు కోట్ల కర్నాకర్‌రెడ్డి, కోట్ల లక్ష్మారెడ్డి ఎర్రమాద నర్సిరెడ్డి బీఆర్ఎస్ నుంచి ఆదివారం నల్లగొండలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.నూతనంగా పార్టీలో చేరిన వారికి మంత్రి కోమటిరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ పెండెం రత్నమాలపాండు, తిప్పర్తి మాజీ వైస్ఎంపీపీ పెండెం అరుణరామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు ఏడుదొడ్ల వెంకటరామిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు పిల్లిగిరి, ఎంపీటీసీ పెండెం పాండు, ఎర్ర మాధవ రత్నారెడ్డి, వల్లపు కర్నాకర్‌రెడ్డి, రామలింగం, ఎర్రమాద మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

సబ్బండ వర్గాలతో వైశ్యులకు సత్సంబంధాలు

- ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సబ్బండ వర్గాల ప్రజలతో ఆర్యవైశ్యులు సత్సంబంధాలు కలిగి ఉన్నారని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఏవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. ఆలేరు మండలకేంద్రంలో ఆదివారం ప్రకాష్‌గార్డెన్‌లో యాదాద్రి భువనగిరి జిల్లా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మోడీ ప్రభుత్వానికి 70 శాతం జీఎస్టీ పన్ను చెల్లిస్తున్నది ఆర్యవైశ్యులేనని పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చింది, గుజరాత్‌లో పుట్టింది వైశ్య జాతి బిడ్డ మహాత్మాగాంధీ అని కొనియాడారు.పది సంవత్సరాలుగా వైశ్య కార్పొరేషన్ కోరుతూ ప్రభుత్వాలను కోరడం జరిగిందని, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఇతర పదవులు పెద్ద ఎత్తున కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో వెనుకబడిన పేద ఆర్యవైశ్య కుటుంబ సభ్యులను గుర్తించి అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. దేశవ్యాప్తంగా ఆర్యవైశ్యులందర్ని ఒకే వేదికపై తీసుకురావడానికి ఐవీఎఫ్ పనిచేస్తుందని తెలిపారు.మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ఇతర కులాలకు ఆదర్శంగా పనిచేస్తున్నారని కొనియాడారు.ఆర్యవైశ్య కమిటీ ఐవీఎఫ్ వృద్ధి కొరకు కృషి చేస్తున్న సరాబు సంతోష్‌కుమార్, వంగపల్లి ఆంజనేయస్వామి, సముద్రాల కల్పన,తోట ప్రశాంత్‌ను ఈ సందర్భంగా అభినందించారు. మాజీ శాసనసభ్యులు బూడిద భిక్షమయ్యగౌడ్ హాజరై నూతన కమిటీ సభ్యులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.ప్రతినిధులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.మహిళలు కోలాటం, నృత్యాలు చేశారు. ఐవీఎఫ్ నూతన కమిటీ సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షులు స్వరాభి సంతోష్‌కుమార్, వంగపల్లి ఆంజనేయస్వామి, జిల్లా పీఆర్ఓ నాగబండి మధుసూదన్, ఉప్పలలక్ష్మి, కొత్తూరు నరేష్‌గుప్తా, సముద్రాల కుమార్,వంగపల్లి అంజయ్యస్వామి, సరాబు కృష్ణ, సముద్రాల సంతోష్ , సముద్రాల కల్పన,సముద్రాల వేణు,సరాభూ లక్ష్మణ్ గుప్తా,సముద్రాల లక్ష్మీనారాయణ, సముద్రాల సత్యం, బెల్దే శ్రీధర్,మురారి శెట్టి రాజేశ్వర్, ప్రొద్దుటూరు మల్లికార్జున్,చోళ్లేటి నాగభూషణం, బజ్జూరి రవీందర్, ఐడియా శ్రీనివాస్,సముద్రాల రవి, గంప కృష్ణ,సముద్రాల కృష్ణ,మురారి శెట్టి చంద్రమౌళి, పవర్ శ్రీనివాస్,మురారిశెట్టి అశోక్,ములుగు అమర్‌నాథ్, సముద్రాల భిక్షపతి,ములుగు కాశీనాథ్,సందీప్,ప్రొద్దుటూరి ప్రవీణ్, తోట ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | జూన్ 24, 2024 | www.navatelangana.com

ఏరియా ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాలి



ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. ఆదివారం ఏరియా ఆసుపత్రికి సందర్శించి పరిసరాలను, భోజనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి ఆసుపత్రికి వచ్చే రోగులకు ఆహ్లాదకర వాతావరణం ఉంచాలన్నారు మరుగుదొడ్లు విశ్రాంతి గదులు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పరిసరాలలో చెట్లను పెంచాలని, కూర్చుందుకు బల్లాలను అవసరమైన బల్లాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పేషెంట్లకు ఇచ్చే భోజనాలు నాణ్యత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీనివాస్ సమరద్, కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

యాద్గార్‌పల్లి చెరువు హద్దులపై సర్వే

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి పందిళ్ల చెరువు సర్వే పనులను ఆదివారం రెవెన్యూ ఐబి అధికారులు సంయుక్తంగా కలిసి నిర్వహించారు. మిర్యాలగూడ సామాజిక కార్యకర్త సరికొండ రుషికేశ్వర్ రాజు చెరువు అక్రమణలపై ఆమరణ దీక్ష చేయనున్నట్లు ప్రకటించడంతో అధికారులు సర్వే పనులు చేశారు. చెరువు విస్తీర్ణంకు సంబంధించి మ్యాపుతో డివిజన్ సర్వేయర్ బాలాజీ ఆధ్వర్యంలో హద్దుల పనులను చేపట్టారు. ఈ సందర్భంగా రుషికేశ్వర్ రాజు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలోని చెరువులన్నిటికీ సంపూర్ణంగా హద్దులు నిర్ణయించేంతవరకు తమ ఆమరణ నిరాహార దీక్ష కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐబి ఎఈ విజయలక్ష్మి రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

ప్రయివేట్ పాఠశాలల్లో ఇష్టారాజ్యంగా ఫీజుల పెంపు

- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు
- భారంగా మారుతున్న చదువులు



నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ప్రధానంగా ఉన్న ఎనిమిది ప్రయివేట్ పాఠశాలలో యాజమాన్యాలు ప్రతి సంవత్సరం ఇష్టారాజ్యంగా తమ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల నుండి ఫీజులు పెంచి వసూలు చేస్తున్నారు. పాఠశాలల యాజమాన్యాలు ఫీజులు పెంచుతున్న విషయం మండల, జిల్లా విద్యాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారికి అనధికారికంగా తెలిసినప్పటికీ చోద్యం చూస్తున్నారే తప్ప పట్టించుకోవట్లేదు. దీనితో తమ పాఠశాల తమ ఇష్టం ఉన్నట్లు ఫీజులు పెంచుకుంటున్నాయి. తమని అడిగే వారు ఎవరూ లేరనే ధీమాతో యజమాన్యాలు రెచ్చిపోయి ఫీజులు పెంచుకుంటున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తతంగా నల్లగొండ జిల్లాలో 42 ప్రయివేట్ పాఠశాలలు, సూర్యాపేట జిల్లాలో 347, యాదాద్రి జిల్లాలో 230 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి ఫీజుల పెంపు విషయంలో ఒక నిబంధన అనేది లేకపోవడంతో వారిని అడిగే వారే లేరు. ఉదాహరణకు ఒక పాఠశాలలో ఐదో తరగతి చదివే విద్యార్థికి 15 వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తే తిరిగి ఆరవ తరగతికి వచ్చేసరికి రూ.20వేల నుండి రూ.28 వేల వరకు వసూలు చేస్తున్నారు. ఒకేసారి ఇంత ఫీజు పెంచటం ఏమిటి అని తల్లిదండ్రులు ప్రశ్నిస్తే ఖర్చులన్నీ పెరిగాయి. డీజిల్ రేట్లు పెరిగాయి, ఉపాధ్యాయుల వేతనాల పెరిగాయి అనే కుంటి సాకులు చెప్తున్నారు. దానికి తోడు ఆ పాఠశాలలో కంప్యూటర్ శిక్షణ తరగతులు డిజిటల్ క్లాసులు ఐఐటి నీట్ శిక్షణా తరగతులు మంచి ల్యాబ్ గ్రంథాలయాలు ప్రాజెక్టు వర్క్ క్విజ్ పోటీలు కాంపిటేషన్ పోటీలు నిర్వహిస్తామని ఇలా అందమైనటువంటి అబద్ధాలు చెబుతూ తల్లిదండ్రులకు తమ పాఠశాలను ఒక భూతల స్వర్గంగా అభివర్ణిస్తూ పాఠశాల గొప్పతనాన్ని చెబుతున్నారు. నిజానికి పాఠశాలలో అడ్మిషన్లు జరిగేటప్పుడు తప్ప తదుపరి వారు చెప్పిన విషయాలన్నీ కేవలం మొక్కుబడిగానే నిర్వహిస్తున్నారు. ఆయా రంగాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి బోధన చేస్తూ శిక్షణ ఇస్తూ విద్యార్థిని అన్ని రంగాలలో తెలివితేటలను పెంపొందించుకునేలా తీర్చిదిద్దాల్సి ఉండగా వాస్తవానికి అది ఏది జరగటం లేదు. ఇక పుస్తకాల విషయానికొస్తే యూకేజీ చదివే విద్యార్థికి మూడు నుండి నాలుగు వేలు రూపాయలు పుస్తకాల కోసం వసూలు చేస్తున్నారు. ఆట తదుపరి తరగతుల పెరుగుతూ ఉంటుంటే పుస్తకాల రేటు కూడా పెంచుకుంటూ పోతున్నారు. పదవ తరగతి వచ్చేసరికి పదివేల రూపాయల వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. నిజానికి ప్రయివేట్ పాఠశాలలో పుస్తకాలు విక్రయించవద్దని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసినప్పటికీ అవేవీ ఏ ఒక్క ప్రయివేట్ పాఠశాల పట్టించుకోవడం లేదు. కొన్ని కొన్ని పాఠశాలలో పుస్తకాల అమ్మకాలను పాఠశాలకు దూరంగా ఒక గదిలో ఉంచి అమ్మకాలు చేస్తున్నారు. పుస్తకాల అమ్మకాలలో ఒక్కొక్క పాఠశాలకు విద్యార్థుల సంఖ్యను బట్టి పది నుండి 15 లక్షల రూపాయల వరకు ఒక్క సంవత్సరంలోనే లాభాలు అర్జిస్తున్నారు. బయట మార్కెట్లో మూడు వేలకు దొరికే పుస్తకాలను పాఠశాలలో రూ.5 వేలకు అమ్ముతున్నారు. పైగా పుస్తకాలను తమ పాఠశాలలోనే కొనుగోలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నారు. తమకి ఇష్టం లేకపోయినా బలవంతంగా పాఠశాలలో అమ్మే పుస్తకాలను అధిక ధరలకుకొనుగోలు చేయాల్సి వస్తుందని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఈ విషయాలన్నీ మండల స్థాయి నుండి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి విద్యాశాఖ ఉన్నత అధికారులకు ఉన్నత అధికారులకు తెలిసినప్పటికీ ప్రైవేటు పాఠశాల నుండి తమకు వస్తున్న ఆదాయం చూసుకుంటున్నారు. తప్ప తల్లిదండ్రులపై పడుతున్న భారాన్ని పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేట్ పాఠశాలలపై దాడులు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలమ్మే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరిమానాలు విధించడం చేస్తేనే తప్ప ఈ అక్రమాలకు అడ్డుకట్ట పడదు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజీల పెంపుపై నియమ నిబంధన రూపొందించి అన్ని ప్రయివేటు పాఠశాలలో ఆ నిబంధనలు కచ్చితంగా అమలయ్యేలా చూస్తేనే తల్లిదండ్రులకు కొంత ఉపశమనం ఉంటుంది. లేనట్లయితే ప్రయివేట్ పాఠశాలల దోపిడికి హద్దు అదుపు ఉండదు, విద్య అనేది తల్లిదండ్రులకు పెనుబారంగా మారుతుంది.

మాటిస్తే.. నెరవేరుస్తాం

- ఒకే విడతలో రైతు రుణమాఫీ చారిత్రాత్మకం
- కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి సోషల్ మీడియా ఇన్‌చార్జి కందుకూరి లక్ష్మయ్య

నవతెలంగాణ-తిరుమలగిరి

మాటిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని, ఒకే విడతలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయమని తుంగతుర్తి సోషల్ మీడియా ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య అన్నారు. ఒకే విడతలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తూ రాష్ట్ర క్యాబినెట్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పత్రికా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీని ప్రభుత్వం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని అనాదిగా రైతుల శ్రేయస్సు కోసం సంక్షేమం కోసం పాటుపడ్డ చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ తో పాటు రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించడంతో మెరుగైన మార్కెటింగ్ వ్యవస్థను కల్పించడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని తెలిపారు. రైతులకు అండగా నిలబడుతూ ఒకే దఫాలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు మందుల సామెల్ కు మరియు, రాష్ట్ర క్యాబినెట్ కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఒక రైతు బిడ్డగా తాను సైతం రైతన్నల సంక్షేమానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

48 గంటల్లో బాలిక కిడ్నాప్ కేసును చేదించిన పోలీసులు

- సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగింత



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలో కిడ్నాప్ గురైన బధిర (పుట్టు మూగ, చెవుడు) మైనర్ బాలిక కిడ్నాప్ కేసులో చాకచక్యంగా వ్యవహరించి 48 గంటల్లో కేసును చేదించి, నిందితున్ని అరెస్టు చేసి, బాలిక ను తల్లిదండ్రుల చెంతకు సురక్షితంగా చేర్చిన వన్ టౌన్ పోలీసులు అందరిచేత శహబాస్ అనిపించుకున్నారు. వివరాలు ఇలా ఉన్నవి పట్టణంలోని రామ్ నగర్ ప్రాంతానికి చెందిన 16 సంవత్సరాల భధిర బాలికను సమీపంలో ఓ ప్లాంట్ లో పనిచేస్తున్న వలస కూలీ అయిన యువకుడు మాయమాటలతో మభ్యపెట్టి ఈనెల 19 వ తారీకు రాత్రి బాలికను కిడ్నాప్ చేసి తీసుకెళ్లాడు. బాలిక తల్లిదండ్రులు వన్ టౌన్ పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు సిఐ సుధాకర్ ఆధ్వర్యంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని సీసీటీవీ ఫుటేజ్ దృశ్యాలు, మొబైల్ సిగ్నల్స్ ఆధారంగా బాలిక ఆంధ్రప్రదేశ్లోని మచిలీపట్నం వద్ద ఉన్నట్లు కనుగొన్నారు. ప్రత్యేక పోలీస్ బృందం వెంటనే అక్కడికి చేరుకొని నిందితుడిని,బాలికను అదుపులోకి తీసుకున్నారు. బాలికను సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించి. నిందితుడి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. తమ ఫిర్యాదు పై వెంటనే స్పందించి అమాయకురాలైన తమ బధిర కుమార్తెను క్షేమంగా ఇంటికి చేర్చిన ఒకటో పట్టణ పోలీసులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. కేసును చాకచక్యంగా చేదించిన వన్టౌన్ సిఐ సుధాకర్,ఎస్సై లు శ్రీను నాయక్, రవి కుమార్, సిబ్బంది ని ఉన్నతాధికారులు ప్రశంసించారు.

మల్లూరు పోరాట చరిత్ర స్ఫూర్తిదాయకం

- సంపాదకుడు మురళి



నవతెలంగాణ-నూతనకల్

పాలేరు నుండి ప్రజాప్రతినిధిగా మట్టి మనిషి నుండి సాయిధ పోరాటయెదుడుగా..కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా ప్రజల పక్షాన నిలబడి నికరమైన పోరాటలు నిర్వహించిన తొట్ల మల్సూర్ పోరాట చరిత్రను పోరాట చరిత్ర స్ఫూర్తిదాయకమని సాక్షి సంపాదకుడు వర్ధెల్లి మురళి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్‌లో తొట్ల మల్సూర్ జీవితంపై డాక్టర్ చందా రామయ్య రచించిన పుస్తకం ఆవిష్కరించారు. అనంతరం కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్గూరి గోవింద్ అధ్యక్షతన జరిగిన సభలో మురళి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ చరిత్ర కలిగిన మహానుభావుడు చనిపోయి 25 సంవత్సరాల తర్వాత పుస్తకం రావడం నేటికీ ఇంత మంది ప్రజల ఆదరాభిమానాలు సంపాదించుకున్న జననేత మల్సూర్ అని కొనియాడారు. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ మాట్లాడుతూ మాల్సూర్ స్ఫూర్తితో గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సంఘం నిరంతరం కృషి చేస్తున్నదని, వారి ఆశయ సాధన కోసం పనిచేస్తామని అన్నారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆశయం కోసం జీవితాన్ని త్యాగం చేసిన వీరుడుగా.. ఆచరణ కార్యాచరణలో మడమ తిప్పని నాయకుడు తొట్ల మల్సూర్ అని, వారు పుట్టిన ఊరు చిలుపకుంట్ల ఊరు కాదు చిగురించిన పోరు కెరటం అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాటూరి బాలరాజు గౌడ్ జిల్లా కార్యదర్శి మద్ది అంజిబాబు అయోధ్య తుంగతుర్తి ఎంపీపీ గుండగాని కవిత నూతనకల్ జడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి మాజీ ఎంపీపీ కొత్తగట్టు మల్లయ్య బిక్కీ గురుమూర్తి బిక్కి ఓంకార్ అంజనపెల్లి నాగమల్లు చాపు గాని సీతారాములు భీమ గాని చంద్రయ్య వెంకట మల్లయ్య రాచకొండ వెంకట్, తలమల్ల హుస్సేన్ తాటికొండ సీతయ్య కప్పల రామ్మూర్తి అబ్బుగాని భిక్షం ఉయ్యాల నగేష్ బత్తుల జనార్దన్ పులుసు బోడపట్ల జయమ్మ సత్యం తొట్ల ప్రభాకర్ బుర్ర శ్రీనివాస్ మెరుగు వీరస్వామి గౌని సాంబయ్య గుణగంటి మోహన్ కుర్ర ఉప్పలయ్య తండా రమేష్ మధు గౌడ విద్యార్థి సంఘం నాయకులు శ్రీకాంత్ జరిపోతుల కృష్ణ బట్టుపల్లి నాగ మల్లయ్య ఆకుల రమేష్ మొగుల ఎంకన్న చిత్తలూరు సోమయ్య చనగాని ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు

కేసీఆర్, జగదీశ్ రెడ్డిలు జైలుకు పోక తప్పదు

- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



నవతెలంగాణ-సూర్యాపేట

కరెంటు కుంభకోణంలో భద్రాద్రి పవర్‌ప్లాంట్‌లో జగదీశ్‌రెడ్డి ఎన్ని జిమ్మిక్కులు చేసినా ఎన్ని మాయమాటలు చెప్పినా కేసీఆర్ తోక పట్టుకొని జైలుకు పోవాల్సిందేనని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత తొలిసారిగా సూర్యాపేటకు వచ్చిన సందర్భంగా ఆదివారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డితో కలిసి పాల్గొన్న కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కరెంటు కుంభకోణంలో భద్రాద్రి పవర్ ప్లాంట్‌లో ఇండియా బుల్‌లో చేసిన అక్రమ ఒప్పందంలో జైలుకు పోవడం ఖాయమని పేర్కొన్నారు. కాలేశ్వరం నీళ్లు కరీంనగర్ దాటలేదని కోటి ఎకరాల మగానికి చేశామని చెబుతున్న జగదీశ్ రెడ్డి మరి కరెంటు కోతలకు రూ.80 వేల కోట్ల నష్టానికి ఎందుకు తీసుకుపోయారని ఆయన ప్రశ్నించారు. కోటి ఎకరాల మగానికి నీళ్లు పంపుతున్నాం అంటున్నారు కానీ కోటి ఎకరాలకు నీళ్లు పంపితే కరెంటుతోనే ఏం పని అని విమర్శించారు.విద్యుత్ సంస్థలను 80 వేల కోట్ల రూపాయలు అప్పులపాలు చేసిన ఘనత జగదీష్ రెడ్డి దే అని ధ్వజమెత్తారు.

భారతదేశ చరిత్రలోనే చారిత్రాత్మక ఘట్టం రైతు రుణమాఫీ..

అన్నదాతలకు అండగా ఉండడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 31 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ దేశంలోనే చారిత్రాత్మక ఘట్టం అన్నారు. పెట్రోల్ బంకులకు, ఔటర్ రింగ్ రోడ్లకు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు, రైతుబంధు ఇచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.18 వేల కోట్ల రూపాయలు ఖాళీ భూములకు పడవబడ్డ భూములకు రైతుబంధు ఇచ్చిన కేసీఆర్ రైతులకు ఇచ్చింది ఏమీ లేదన్నారు. సింగరేణి కాంగ్రెస్ పార్టీ చేతుల్లో పెట్టే వరకు 3500 కోట్ల రూపాయల బడ్జెట్ తో పాటు ఇస్తే సింగరేణి కార్మికులకు జీతాలు ఇవ్వాలంటే మోడీ వచ్చి ఇవ్వాల్సిందే అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థ ఎంత ఇబ్బందుల్లో ఉన్న ప్రతి ఒక్కటి సరి చేసుకుంటూ వచ్చి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని పేర్కొన్నారు. దామన్న అండ ఇక్కడ ప్రజలకు ఉంటుందని తెలిపారు. సర్వోత్తమ్ రెడ్డిను చట్టసభల్లోకి తీసుకుపోయే బాధ్యత తనపై ఉందన్నారు. నియోజకవర్గ ప్రజల మీద దామన్నకు చాలా ప్రేమ ఉందని సూర్యాపేట ఎమ్మెల్యేగా దామన్న తప్ప ఎవరు ని ఊహించుకోవాల్సిన అవసరం లేదని ఆయనే ఎమ్మెల్యే అని పేర్కొన్నారు. దామన్న చేసిన సేవ కష్టం తుంగతుర్తి లో ప్రతి గడప గుర్తు చేస్తాయన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని సీట్లు గెలిపించి దామన్నను గౌరవించవలసిన అవసరం ఉన్నదని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో ఏఐసిసి సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్,రాష్ట్ర నాయకులు వేనారెడ్డి పాల్గొన్నారు.

మేకల అభినవ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



ఘనంగా చెస్ చాంపియన్ మేకల అభినవ్ జయంతి

నవతెలంగాణ-కోదాడరూరల్

చెస్ చాంపియన్ మేకల అభినవ్ క్రీడా ప్రతిభను ఆదర్శంగా తీసుకోవాలి అని టీపీసీసీ డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ఎదురుగా చెస్ ఛాంపియన్ మేకల అభినవ్ జయంతి సందర్భంగా దొంగరి శ్రీను అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అభినవ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెస్ క్రీడలో అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదంలో అభినవ్ మృతి చెందడం భారతదేశ క్రీడా రంగానికి తీరని లోటు అన్నారు. పదేళ్ల వయసులోనే ఆసియన్ ఛాంపియన్ షిప్,ఇరాన్ ప్రపంచ యూత్ చెస్ ఫెస్టివల్, బగాపేసా, స్పెయిన్ ఛాంపియన్ షిప్ లు సాధించి చెస్ క్రీడకు వన్నె తెచ్చిన క్రీడాకారుడు అభినవ్ అన్నారు. అభినవ్ ప్రతిభను మార్గదర్శకంగా తీసుకొని యువకులు చెస్ క్రీడలో రాణించాలని అన్నారు. దేశానికి ఘన కీర్తి సాధించిన అభినవ్ పేరు చెస్ క్రీడలో సూర్యచంద్రులు ఉన్నంతకాలం ఉంటుందన్నారు. అభినవ్ తండ్రి మేకల. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 26 న నయా నగర్ వీధిలో అభినవ్ ఆర్చి స్థానిక ఎమ్మెల్యే పద్మావతి ప్రారంభించనున్నట్లు తెలిపారు. అభినవ పేరుతో చెస్ క్రీడా అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మేకల అభినవ్ తల్లిదండ్రులు మేకల. అరుణ, వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు మాజీ సర్పంచ్,డిసిసి ఉపాధ్యక్షులు పారా సీతయ్య, కౌన్సిలర్ చందర్ రావు, గంధం యాదగిరి, బిజెపి నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య, తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు, సామినేని రమేష్, బషీర్, మాజీ కౌన్సిలర్ కొమరగిరి రంగారావు, డాక్టర్ బ్రహ్మం, ఈదుల కృష్ణయ్య, ముత్తినేని సైదేశ్వరరావు,దొంగరి శ్రీను, ముత్తి నేని కోటేశ్వరరావు, ధనమూర్తి, వెంకట్, సంజయ్ పత్తిపాక. జనార్ధన్, గంధం పాండు తదితరులు పాల్గొన్నారు.

నేడు అంగన్వాడీల ధర్నా

నవతెలంగాణ-దేవరకొండ

అంగన్వాడీల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి ఆధ్వర్యంలో ఈనెల 24న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా జయప్రదం చేయాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం అంగన్వాడీల సమస్యల పరిష్కరించకుండా తీవ్ర ఇబ్బందుల గురిచేసిందని ఆ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 24 రోజుల సమ్మె చేస్తే కాంగ్రెస్ పార్టీ అంగన్వాడి సమస్యల పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. అంగన్వాడిలపై పనిబారం తగ్గించాలని ,పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని , ఖాళీగా ఉన్న సూపర్వైజర్ పోస్టులు భర్తీ చేయాలని తదితర డిమాండ్లతో ఈనెల 24 న జరిగే ధర్నా లో అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు అధిక సంఖ్యలో పాల్గొన జయప్రదం చేయాలని దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.

పిల్లలపై మోయలేని భారం

నవతెలంగాణ-తిరుమలగిరి

మండల పరిధిలో ఉన్న ప్రయివేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తూ స్కూల్ బస్, యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, అంటూ ఎక్కువ రేట్లకు ముద్రించి విక్రయిస్తున్నారని, పిల్లలకు పాఠ్యపుస్తకాలతో మోయలేని భారాన్ని మోయిస్తున్నారని తిరుమలగిరి మున్సిపాలిటీ మాల మహానాడు ఉపాధ్యక్షులు గంట సందీప్ అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలను గుర్తించి పిల్లలకు వసతి సదుపాయం లేని స్కూల్ లను సీజ్ చేయాలని అన్నారు. ప్రయివేట్ పాఠశాలలో టిటిసి, బీఈడీ చేసిన ఉపాధ్యాయులను ప్రతి ప్రైవేటు స్కూల్లో నియమించాలన్నారు. ట్రైన్ టీచర్లు లిస్ట్ బోర్డు పైన ప్రదర్శించాలని అన్నారు. ట్రైనింగ్ టీచర్లు లేని స్కూల్‌లను జిల్లా అధికారులు, మండల విద్యాధికారులు చర్యలు తీసుకొని స్కూల్ రద్దు చేయాలని ఫీజులు నియంత్రించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో నిరసన ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు.ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలన్నారు. ప్రవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో తెలుగుతో పాటు ఆంగ్లంలో విద్యను అందిస్తున్నారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు.

ఎమ్మెల్యే మందుల సామేలుకు పాలాభిషేకం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో తిరుమలగిరి మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమాలకు అన్ని వార్డులకు కొంత నిధిని కేటాయించగా మూడో వార్డులోని సుందరయ్య కాలనీ, కాలనీ నిర్మాణమై 24 సంవత్సరాలు అవుతున్నా గత ప్రభుత్వాలు ఒక్కసారి కూడా కాలనీ వైపు చూడలేదని, కాగా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మందుల సామేలు ఇచ్చిన హామీని తూచా తప్పకుండా మాట నిలబెట్టుకొని ప్రత్యేకంగా కోటి రూపాయలు కేటాయించి సీసీ రోడ్లు, మురికి కాలువలు వెంటనే నిర్మించాలని అధికారులకు ఆదేశించారు. దీనికి కృతజ్ఞతగా వారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జిమ్మిలాల్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు పానుగంటి గణేష్, సుందరయ్య కాలనీ ఇంచార్జ్ చింతకుంట్ల పరమేష్, పిట్టల మల్లేష్, ఈదుల పరశురాములు, ఈదుల గోపాల్ దాస్ రాజు, పద్మ, పరపాటి రాజిరెడ్డి, ననుబోతు మల్లేష్, ఏనుగుల కోరమలు, భాకి స్వర్ణలత, పడమటింటి నాగేష్, కటారి నరసింహ, లక్ష్మి మరియు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉపాధ్యాయ పదోన్నతి అడక్వాసీలోను అన్యాయం !

రిజర్వేషన్ ప్రకారం పదోన్నతులు ఇవ్వడం లేదు

బీసీ ఉద్యోగుల సంఘం, బంజారా ఉద్యోగుల సంఘం



నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఉపాధ్యాయ పదోన్నతుల్లో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు అడక్వాసి ప్రకారం పదోన్నతులు ఇవ్వవలసి ఉన్నప్పటికీ సక్రమంగా అమలు చేయడం లేదని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోథ్ దశరథ్ నాయక్, బీసీ ఉద్యోగుల సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్‌లు ఆరోపించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నల్గొండ, సూర్యాపేట జిల్లాలలో వివిధ సబ్జెక్టు ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇచ్చేటప్పుడు అడక్వాసి ప్రకారం పదోన్నతులు ఇవ్వాల్సి వుండగా కొన్ని సబ్జెక్టుల్లో అడక్వాసి ప్రకారం భర్తీ అయిందని జీరో చూపుతుండగా మరికొన్ని సబ్జెక్టుల్లో అడాక్వాసి ప్రకారం పదోన్నతులు ఇవ్వడం లేదని చెప్పారు. ఎస్సీలకు 15శాతం, ఎస్టీలకు 10 శాతం ప్రకారం పదోన్నతులలో రిజర్వేషన్ అమలు చేయడం లేదని అన్నారు. విద్యాశాఖ అధికారులు విడుదల చేసిన ఆడాక్వాసి జాబితాలో స్పష్టంగా తెలుస్తుందని పేర్కొన్నారు. ఎస్టీ ఉపద్యాయులకు సోషల్ సబ్జెక్టులో అడక్వాసి ప్రకారం ఇంకా 4 పోస్టులు మాత్రమే భర్తీ చేయాలని పేర్కొనగా గణితం సబ్జెక్టులో 18 పోస్టులు భర్తీ చేయాల్సి ఉండగా 5 మాత్రమే భర్తీ చేస్తామని చెప్పడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. అన్ని సబ్జెక్టులలో ఎస్సీ, ఎస్టీలకు సరైన విధంగా రిజర్వేషన్ అమలు చేయకపోవడంతో పదోన్నతుల్లో ఆయా వర్గాలకు నష్టం వాటిల్లుతుందని చెప్పారు. సూర్యాపేట జిల్లాలోనూ అలాగే నష్టం జరుగుతుందని చెప్పారు. ఈ విషయమై విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు చెప్పారు. అధికారులు పదోన్నతులు విషయమై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు మాక్ల నాయక్, సీతారాం నాయక్, శంకర్ నాయక్, లక్ష్మిరాయ్ నాయక్ తదితరులు ఉన్నారు.